అభివృద్ధి పనుల పరిశీలన



మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో పనులను పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

గౌతంనగర్: అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం రైల్వే అధికారులు డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ నూరుద్దీన్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ప్రసాదరావు, వివేక్ చౌదరిలు పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, సకాలంలో పూర్తిచేయాలని ఆమె సూచించారు. మల్కాజిగిరి రైల్వేస్టేషన్ మినీ ఎయిర్‌పోర్టుగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగార్జునరెడ్డి, వీరభద్రయ్య, కృష్ణమూర్తి, జెడ్‌ఆర్‌యూసీసీ మెంబర్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ శాంతి అవార్డుకు ఎంపిక



బుర్ర మహేందర్

రామంతాపూర్ : జ్యోతిరావుపూలే సేవా సంఘం అధ్యక్షుడు, రామంతాపూర్‌కు చెందిన బుర్ర మహేందర్ ముదిరాజ్‌రె మహాత్మ గాంధీ శాంతి అవార్డుకు ఎంపిక చేశారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డును ప్రదానం చేశామని సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల హేమంత్ ఆదివారం తెలిపారు. ఈ అవార్డును 14న అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో గాంధీ జయంతి ముగింపు వేడుకల ఉత్సవాల్లో ప్రదానం చేయనున్నట్లు వివరించారు.

ఆలయంలో చోరీ.. నిందితుడి రిమాండ్



నిందితుడు కిశోర్

మల్లాపూర్: గోకుల్‌నగర్‌లోని ముగ్గురమ్మల దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన నిందితుడిని ఆదివారం నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం ఆలయ పూజారి దేవాలయాన్ని మూసివేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి ఆదివారం ఉదయం 7 గంటలకు వచ్చి చూసేసరికి ఆలయ తాళాలు పగులగొట్టి ఉన్నాయి. అమ్మవారి మంగళసూత్రం, ముక్కు పోగు, బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో ఆలయ పూజారి శివరామ్‌ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీ పుటేజీని పరిశీలించగా.. నిందితుడు గోకుల్‌నగర్‌కు చెందిన కిశోర్ (49)గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

నేడు కాంగ్రెస్ సమావేశం

మేడ్చల్: కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం సందర్భంగా సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లి ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించే సమావేశానికి జిల్లా పరిశీలకురాలు అంజలి నింబాల్కర్ హాజరవుతారని తెలిపారు. నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శామీర్‌పేట్: ముడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2001–02 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కాటమయ్య ఆలయానికి భూమిపూజ



ఆలయానికి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్దం కుమార్

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారంలో శ్రీకంఠమహేశ్వర స్వామి కాటమయ్య ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్దం కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని, అందుకు దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గౌడ కుల సంఘ నాయకులు, ప్రతాపసింగారం ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి (ఫైల్)



మత్తు వదలరా..?

గంజాయికి బానిసవుతున్న యువత

- రోజురోజుకు పెరుగుతున్న కేసులు
- డ్రగ్స్ రహిత సమాజానికి నిరంతరం కృషి

బోడుప్పల్: నగర శివారు ప్రాంతంలో రోజురోజుకు గంజాయి కేసులు పెరుగుతున్నాయి. చదువులో ముందంజలో ఉండాల్సిన యువత గంజాయి మత్తులో మునుగుతున్నారు. విలువైన జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబం, సమాజంపై వారి ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

సేవిస్తూ.. పట్టుబడుతూ..

గంజాయి మత్తులో ఉండే యువత అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఈ మధ్యకాలంలో శివారు ప్రాంతంలో అనేక మంది యువత గంజాయి సేవిస్తూ.. విక్రయిస్తూ.. పోలీసులకు దొరుకుతున్నారు. వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు.

శివారులో అధికంగా పెరుగుదల..

శివారు ప్రాంతాల్లో గంజాయి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా పేదలు, మధ్య తగతి ప్రజలు నివసించే కాలనీలు, బస్తీల్లో యువత ఎక్కువగా గంజాయికి ఆకర్షితులవుతున్నారు. దీంతో చదువు, ఉద్యోగం, కుటుంబసంబంధాలు దెబ్బతింటున్నాయి.

దృష్టి మరలిస్తే మంచి ఫలితం..

మత్తుకు దూరం చేసే విధంగా క్రీడలు, పుస్తకాలు చదవడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకునేలా కుటుంబసభ్యులు, స్నేహితులు ప్రోత్సహించాలి. అప్పుడు వారు మంచి మార్గంలోకి వచ్చే అవకాశం అధికంగా ఉంటుంది.

ప్రత్యేక అవగాహన సదస్సులు..

డ్రగ్స్ రహిత సమాజం కోసం మేడిపల్లి పోలీసులు విద్యాసంస్థలు, కాలేజీలు, యూనివర్సిటీల్లో యువతకు డ్రగ్స్, మహిళలపై జరిగే నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు అవగాహన..

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కాలేజీ, యూనివర్సిటీల్లో పోలీసులు డ్రగ్స్‌పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాలు, గంజాయికి యువత దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. స్థానికంగా విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్, డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెబుతున్నారు.

డ్రగ్స్ రహిత సమాజం వైపు..

సమాజంలో మత్తు పదార్థాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అందరం నడుం బిగిద్దాం. చిన్నపిల్లలు, మహిళలపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. గంజాయి కేసులను పూర్తిగా నియంత్రించేందుకు కృషి చేస్తాం.

– గోవింద్‌రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ, మేడిపల్లి

కఠిన చర్యలు తీసుకోవాలి



గంజాయి సేవించే వారిపై, విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసులు గట్టి నిఘా పెట్టి గంజాయి రవాణా నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి.

– సోమరాజు, బోడుప్పల్

నూతన చట్టాలతో కార్మికులకు అన్యాయం



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్

కాప్రా: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌గా మార్చి, కార్మికవర్గానికి అన్యాయం చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం కాప్రా సర్కిల్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గణేష్ అధ్యక్షతన మహాసభను నిర్వహించారు.

నూతన కమిటీ..

సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్కిల్ సీఐటీయూ కన్వీనర్‌గా గణేష్, సభ్యులుగా కొండల్‌రెడ్డి, మణికంఠ, నరసింహ, కృష్ణ, సుధాకర్, రమేష్, రవీందర్‌రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంతాకుమారి, ఎల్లమ్మ, రామకృష్ణ తదితరులున్నారు.

చెత్త కుప్పలు తొలగించండి

మలక్‌పేట: మూసారంబాగ్, అక్బర్‌బాగ్ డివిజన్లలో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధంగా మారుతున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది నిర్లక్ష్యంతో కాలనీలన్నీ కంపు కొడుతున్నాయని ఆయా ప్రాంతాల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల వద్దకు వచ్చే చెత్త తరలింపు వాహనాలు కొన్ని ప్రాంతాలకే వెళ్తున్నాయని ఫుట్‌పాత్‌లపై పేరుకుపోయి చెత్తకుప్పలతో నడిచేందుకు వీలు లేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. శాలివాహననగర్, సలీంనగర్, ఎస్‌బీహెచ్‌కాలనీ ఈస్ట్‌ప్రశాంత్‌నగర్ ఫుట్‌పాత్‌లపై పేరుకుపోతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని కోరుతున్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

మల్లాపూర్: సూర్యనగర్‌కాలనీలో విద్యా వికాస్ ఉచిత స్టడీ ట్యూషన్. కుట్టుమిషన్ సెంటర్‌ను పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రారంభించారు. పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ నేర్పించి, వారికి ఉచితంగా కుట్టుమిషన్లను అందజేశారు. విద్యావికాస్ ఉచితంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. శేఖర్‌రెడ్డి, హోప్ ఫర్ హ్యూమానిటీ కోటేశ్వరావు, అలర్ట్ ఫౌండేషన్ జయరాజ్, క్రాంతి ఫౌండేషన్ రాము, చెస్‌నెట్ వర్క్ హరి సంజయ్, జన ప్రగతి సేవ చారిటబుల్ ట్రస్ట్ శరత్ చంద్ర, పీటీఏ టీమ్ జానకి, మాధవ్, కవి రచయిత రమేష్‌బాబు, మల్లేష్ , భాస్కర్, విద్య వికాస్ ట్యూషన్‌సెంటర్ కో– ఆర్డినేటర్లు సరిత, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలి



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

ఘట్‌కేసర్: భారత రాజ్యాంగ పితామహుడు డా.బీఆర్ అంబేడ్కర్ అని స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో డా.అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల సమర్పించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చిన అనంతరం అంబేడ్కర్ దేశానికి దశ దిశ చూపారన్నారు. మహనీయుల జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్, స్థానికులు దాసు, రాందాసు, నర్సింగ్‌రావు, ఈశ్వర్, రవి, సురేశ్‌గౌడ్, అంజయ్య, జగదీశ్, శ్రీరామ్, శ్రీకాంత్, ఆనంద్, శ్రీనివాస్, నిఖిల్, ఉపేందర్, భరత్, ప్రవీణ్, అఖిల్, లలిత్, ముఖేశ్ పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు



మాట్లాడుతున్న అంజలి నింబాల్కర్

మేడ్చల్: పార్టీలో పనిచేసే కార్యకర్తలకు తగినంత సమయం కేటాయించి అందరికీ అందుబాటులో ఉండే నాయకుడినే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం సూచించాలని జిల్లా పరిశీలకురాలు, ఏఐసీసీ సెక్రటరి కర్ణాటకకు చెందిన మాజీ ఎమ్మెల్యే అంజలి నింబాల్కర్ అన్నారు. మేడ్చల్‌లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలు, జిల్లా కార్యవర్గంతో ఆదివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాహుల్‌గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార్యకర్తలు సూచించిన వారే పార్టీ అధ్యక్షులు అవుతారన్నారు. మొదట జిల్లా అధ్యక్షులను ఎన్నుకుని ఆ తర్వాత మిగతా కార్యవర్గాలను ఎన్నుకుంటారని తెలిపారు. దీంతో ప్రతి కార్యకర్తకు ఏఐసీసీకి అనుసంధానం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజాబలం లేకపోవడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో లేని నాయకులకు పదవులు ఇచ్చే అవకాశం లేదని, కేవలం పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు వస్తాయని తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారీగా నాయకుల, కార్యకర్తలతో ముఖాముఖి సమావేశమై అందరికీ ఆమోదయోగ్యమైన నాయకుడినే జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తామని తెలిపారు. 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నియోజకవర్గాల సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్. మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ డీసీసీ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బలరాంనాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి యాదయ్య ముదిరాజ్, స్థానిక నాయకులు రవి ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్, కొడే మహేష్, భిక్షపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

బోడుప్పల్: సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వినాయకనగర్‌లో ఆదర్శ యూత్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్లు పాశం శశిరేఖ, హరిశంకర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుభాష్‌నాయక్, బండారి మంజుల రవీందర్ పాల్గొన్నారు.



ఎంపీతో దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధులు

రీయింబర్స్‌మెంట్‌పై ఎంపీకి వినతి..

మల్లాపూర్: స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా కృషి చేయాలని ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ కో–ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ ఆధ్వర్యంలో ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు. దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ శామీర్‌పేట్ మండల ఇన్‌చార్జి రాచర్ల శ్యామ్‌కుమార్, ఉప్పల్ ఇన్‌చార్జి మజీద్, ఈసీఐఎల్ ఇన్‌చార్జి కుమార్, చరణ్, మహేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకుల సమావేశం



అల్వాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్: వెంకటాపురం, అల్వాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, భాస్కర్‌ల ఆధ్వర్యంలో ఆదివారం అల్వాల్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు చోరీ సంతకాల సేకరణ ఉద్యమం ప్రజల్లోకి ఇంటింటికి తిరుగుతూ.. అవగాహన కల్పించి ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సీఎల్.యాదగిరి, రాజసింహారెడ్డి, సూర్యకిరణ్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్, వీనస్ మేరీ, బబిత, పద్మ, గాయత్రి తదితరులున్నారు.

రామంతాపూర్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకానికి ఏఐసీసీ పరిశీలకురాలు అంజలి ఆదివారం జిల్లా యువజన కాంగ్రెస్ నేతలతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్‌పటేల్ ఆమెకు స్వాగతం పలికారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీల కంటే ముందంజలో ఉండేలా నేతలు, కార్యకర్తలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసునాయక్ పాల్గొన్నారు.

ఐకమత్యంగా ముందుకు సాగుదాం



బోడుప్పల్: నకాష్ కులస్తులందరూ ఐక్యంగా ఉండి ముందుకుసాగుదామని నకాష్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచర్ల కేశవరావు అన్నారు. ఆదివారం బోడుప్పల్ నిమిషాంబ దేవాలయంలో సంఘం కులస్తులు నిర్వహించిన దసరా ప్రీతి మిలాన్ అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నకాష్ బంధువుల మధ్య ఐకమత్యం, ప్రేమ, సత్సంబంధాలను పెంపొందించుకుందామని పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్లు చీరాల నర్సింహ్మ, సామల పవన్‌రెడ్డి, సంఘం అసోసియేట్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న కమిషనర్ శైలజ



చుక్కల మందుకు చక్కని స్పందన

ఉప్పల్: వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సబ్ నేషనల్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఉప్పల్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి మల్లాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 5,24,973 మంది 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని, దీనికోసం 1125 బూతులు, 31 మొబైల్స్ టీమ్స్, 31 ట్రాన్సిట్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

☛ ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి చుక్కల మందును వేశారు.

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మిర్జాలగూడలో కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. విజయ వినాయక దేవాలయం వద్ద ఆలయ చైర్మన్ సిరిగిరి రాజు, కాంగ్రెస్ నేతలు సత్యనారాయణ, శ్రీకాంత్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

అల్వాల్: నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు శ్రీకాంత్, సుప్రియలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

బోడుప్పల్: పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని బోడుప్పల్ కమిషనర్ శైలజ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చెంగిచర్ల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, నేతలు కొత్త సుశాంత్‌గౌడ్, కుర్రి శివశంకర్, రంగ బ్రహ్మన్నగౌడ్ పాల్గొన్నారు.

రామంతాపూర్ : హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ల కార్పొరేటర్లు బండారు శ్రీవాణివెంకట్‌రావు, కక్కిరేణి చేతనాహరీష్, వివిధ బస్తీలు, కాలనీల్లో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

మల్లాపూర్: అంబేడ్కర్‌నగర్, మల్లాపూర్ వార్డు కార్యాలంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగ్గా వేయించాలని సూచించారు. డాక్టర్ ధరణిరెడ్డి, వెంకటమ్మ, సువర్ణ, వాణి, రమాదేవి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



పల్స్ పోలియో చుక్కలను వేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



రామంతాపూర్‌లో కార్పొరేటర్ శ్రీవాణి



హబ్సిగూడ డివిజన్‌లో కార్పొరేటర్ చేతన హరీష్



గౌతంనగర్‌లో కార్పొరేటర్ సునీత



అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ శాంతి, వైద్య సిబ్బంది